RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com  అక్షరనిజం నగరనిజం  తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 34 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 27 ఆదివారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## సంక్షేమం, పెట్టుబడులు, ఉద్యోగావకాశాల కల్పన, పర్యావరణ సమతుల్యతను సాధిస్తూ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం కృషి

# భారత్ సమ్మిట్ వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.















శేరిలింగంపల్లి-నగరనిజం : ప్రపంచ దేశాలు "తెలంగాణ రైజింగ్" మిషన్‌లో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత్ సమ్మిట్ వేదికగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమం, పెట్టుబడులు, ఉద్యోగావకాశాల కల్పన, పర్యావరణ సమతుల్యతను సాధిస్తూ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు పారదర్శక సంస్కరణలు తీసుకొచ్చే దిశగా ప్రభుత్వ యత్నాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి ప్రయాణాన్ని, సంక్షేమ పథకాలను, లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడం వెనుక దశాబ్దాల పోరాటాల గాథ ఉందని, మొదటి దశాబ్దంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరకపోయిన నిరాశను తొలగించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ, 20 వేల కోట్ల రూపాయలతో 25 లక్షల రైతులకు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. సేద్యానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకంలో ఎకరానికి రూ. 12 వేల పెట్టుబడి సహాయం అందిస్తున్నట్లు వివరించారు.ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాలుపై రూ. 500 అదనపు బోనస్ ప్రకటించి రైతాంగానికి మద్దతుగా నిలుస్తున్నామని చెప్పారు. యువతకు నైపుణ్యాల అభివృద్ధికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ స్థాపించినట్లు, 60 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు.దావోస్, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లలో పెట్టుబడుల సమ్మిట్‌ల ద్వారా రూ. 2.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యాప్తిని వేగంగా పెంచడంలో తెలంగాణ ముందున్నదని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ఉచిత రవాణా, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ. 500కి గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటికి పెంచి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, ప్రీమియం ఔట్‌లెట్లు వంటి అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్య, ఆరోగ్య రంగాలపై దృష్టి సారిస్తూ, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్యం ఖర్చును రూ. 10 లక్షలకు పెంచినట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వెయ్యి కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు.హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టినట్లు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రైలు విస్తరణ పనులు కొనసాగుతున్నట్లు వివరించారు. ఓబీసీ జనగణన పూర్తి చేసి దేశంలో తొలి రాష్ట్రంగా నిలిచిన ఘనత తెలంగాణదని గుర్తు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ద్వారా నేరుగా స్పందిస్తున్నట్లు పేర్కొన్నారు.సమ్మిట్ ముగింపు సందర్భంగా 44 అంశాలతో కూడిన "హైదరాబాద్ తీర్మానం" విడుదల చేశారు.

# ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




మేడిపల్లి,ఏప్రిల్26(నగరనిజం):మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిఉప్పల్ బస్ డిపో ఎదురుగా పహల్గాంలో ఉగ్రవాదుల మారుణకాండకు నిరసనగామేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రచ్చ కిషన్,జె లక్ష్మిలు మాట్లాడుతూ.... ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని,మతం పేరిట మారణ హెూమం చేస్తున్న వారినికఠినంగాశిక్షించాలన్నారు.ఉగ్రవాదుల దాడిలో అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, వారి ఆత్మలకు శాంతి కలగాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఉగ్రవాదం పిరికిపందల చర్యని వారిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో 6సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు కే ప్రమీల, సిహెచ్ మాధవి, బాపరాజు, భూతం అయిలయ్య, కనకయ్య, కొమరయ్య, ఇస్తారీ, మహేశ్వరి, బొందయ్య, జి నాగరాజు, నర్సమ్మ, లక్ష్మమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




హయత్ నగర్/ నగర నిజం: హయత్ నగర్ డివిజన్లోని శ్రీ దుర్గా నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న పలు సమస్యలను కార్పొరేటర్‌కు వివరించారు. స్పందించిన కార్పొరేటర్, ముందుగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, అధ్యక్షుడు బీరప్ప యాదవ్, కార్యవర్గ సభ్యులు స్వాతి, కృష్ణయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, పృథ్విరాజ్, పుష్పలత, సావిత్రమ్మ, సరితతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆరుట్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావాలి బుగ్గరాములు, మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ అన్నారు. శనివారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన నూకం హేమంత్, పిడుగు జ్యోతి, శంకరయ్య గౌడ్, తదితరులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ పరితపించే గొప్ప నాయకుడు అని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ఆపత్కాలంలో అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి బుగ్గరాములు, బుట్టి కృష్ణ, మాధగోని జంగయ్య గౌడ్, రమేష్, రాఘవ, అశోక్, చంద్రయ్య, ప్రవీణ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# రజోత్సవ సభను విజయవంతం చేయాలి



(నగర నిజం )నగర నిజం 26 సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ నిర్వహించే ఓరుగల్లు రజతొత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకుడు షేక్ సోహెల్ అన్నారు ఝరాసంగం మండలంలోని ప్రతి గ్రామం నుండి నాయకులు గాని కార్యకర్తలుగాని అభిమానులు పెద్ద ఎత్తున ఈ సభను తరలి వెళ్లి విజయవంతం చేయాలని అన్నారు బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కోసం యువత మరియు రైతన్నలు ప్రతి ఒకరు గులాబీ సైనికులు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు మాజీ మంత్రి హరీష్ రావు జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు గారి నేతృతంలో ఝరాసంగం మండలం నుండి పెద్ద ఎత్తున సభకు తరాలి రావాలన్నారు. స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా గులాబీ జెండా మన జెండా మన కెసిఆర్ మన రాష్ట్రం అన్నారు.

## దేవాలయాల నిర్మాణానికి నిరంతరం కృషి

- ఆదిభట్ల మాజీ ఉప సర్పంచ్ పల్లె గోపాల్ గౌడ్
- బీరప్ప స్వామి దేవాలయానికి ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : దేవాలయాల నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆదిభట్ల మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ గ్రామంలో నూతనంగా నిర్వహించబోయే కురుమల కుల దైవం బీరప్ప స్వామి కామారాతి దేవి దేవాలయ నిర్మాణానికి ఆదిభట్ల మాజీ ఉప సర్పంచ్ పల్లె గోపాల్ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయాల నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. భక్తిభావం అలవర్చుకున్నప్పుడే ఆధ్యాత్మికత పెంపొందుతుందని అన్నారు. బీరప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ బీరప్ప స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. బీరప్ప స్వామి దయతో ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సుభిక్షంగా వర్ధిల్లాలని కోరినట్లు తెలిపారు. బీరప్ప స్వామి దయతో ఆధ్యాత్మికం రావాలని కోరారు. 26న జరగబోయే కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానాన్న అందజేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

- పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ, గౌరవ అధ్యక్షులు కత్తి నర్సింహ రెడ్డి




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : ఉపాధ్యాయులు ప్రస్తుతం పొందుతున్న ఎన్నో సౌకర్యాలు సాధించిన సంఘం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అని మాజీ శాసన మండలి సభ్యులు, ఏఐఎస్టీఎఫ్ గౌరవ అధ్యక్షులు కత్తి నర్సింహారెడ్డి రెడ్డి అన్నారు. శనివారం కొత్తపేట శివాని మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయుల అవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయ వర్గానికి రక్షణ కవచంలాగా ఎస్టీయూ నిలబడుతుందని తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కొరకు ఎస్టీయూ పనిచేస్తుందని వారు తెలిపారు. ఆమరణ నిరాహార దీక్ష ద్వారా అప్రెంటిస్ అనే వెట్టిచాకిరి నుండి ఉపాధ్యాయులకు విముక్తి కల్పించిన సంఘం ఎస్టీయూ అని వారు గుర్తు చేశారు. అనంతరం ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ మాట్లాడుతూ... వేసవి సెలవులు రద్దు అని ఉపాధ్యాయులను భయాందోళనకు గురి చేయడం సరైనది కాదని వారు తెలిపారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, వేసవిలో బదిలీలు, పదోన్నతులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నూతన ఉపాధ్యాయులు వృత్తిలో రాణించి, చక్కగా విద్యా బోధన చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, తద్వారా సమాజంలో పాఠశాలల పట్ల నమ్మకం కలిగించే సమిష్టిగా తీసుకోవడానికి ముందుకు రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, సత్తు పాండురంగారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సుధాకర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస రావు, శంకర్ మాతంగి, పరమేష, భాస్కర్, బాలక్రిష్ణ, నవీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో పారదర్శకంగా చెక్కుల పంపిణీ

● మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం ఎప్రిల్ 26 (నగరనిజం) :కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు పారదర్శకంగా అందిస్తున్నామని మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండలం తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలో మంజూరైన 40 మంది కి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ కు నిధుల కొరత లేకుండా నిత్యం చెక్కులు అందిస్తున్నామన్నారు. పేదలకు అప్పన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆయన కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్స్ కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రజలకు తెలిపారు.


# మోర్ సూపర్ మార్కెట్‌లో అన్ని మోసాలే!

- కాలం చెల్లిన తిను బండారాల విక్రయం , పట్టించుకోని అధికారులు ! !
- నామమాత్రంగా కొనసాగుతున్న మున్సిపల్ తనిఖీలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం లో అధికారులు మొద్దు నిద్ర ఎందుకో !!
- రిలయన్స్ సూపర్ మార్కెట్ ఘటన మరువక ముందే మోర్ సూపర్ మార్కెట్లో ఘటన మారనిసూపర్‌మార్కెట్ల తీరు
- మోర్ సూపర్ మార్కెట్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న వినియోదారులు










వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రశాంత్ కుమార్ ఏప్రిల్ 26 నగరనిజం :కాలం చెల్లిన తినుబండారాలను విక్రయిస్తున్న మోర్ సూపర్ మార్కెట్. మోర్ లో అన్ని మోసాలే, వినియోదారులు పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లకు వెళ్లి ఎక్స్పైరీ డేట్ చూసుకోకుండానే వస్తువులు, తినుబండారాలు కొనుగోలు చేయడం అలవాటుగా మారింది. పెద్ద సూపర్ మార్కెట్లో ఫ్రెష్ ఐటెం దొరుకుతాయని వినియోదారులు భావిస్తారు. కానీ వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఆలంపల్లి రోడ్డులో ఉన్న మోర్ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన తినుబండారాలు వ్యక్రయిస్తున్న ఘటన గురువారం నాడు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ సూపర్ మార్కెట్లలో పదేపదే ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. పూర్తి వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణంలో ఉన్న మోర్ సూపర్ మార్కెట్లో గురువారం నాడు ఉదయం ఓ వినియోదారుడు తన పిల్లల కోసం లేస్ ప్యాకెట్స్, చిప్స్ ప్యాకెట్, మరిన్ని వస్తువులను కొనుగోలు చేసేందుకు మోర్ సూపర్ మార్కెట్లోకి వెళ్లాడు, తనకున్న ఆత్రుత్వంలో ఆ వస్తువులను తీసుకొని ఇంటికి వెళ్లిపోయాడు. కాలం చెల్లిన వస్తువులు అని సూపర్ మార్కెట్లో గమనించకుండానే వినియోదారుడు ఆ వస్తువులను కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి పిల్లలకు తినుబండారాలను పంచి పెడదామని చూసేసరికి కాలం చెల్లిన తినుబండారాల డేట్ కనిపించింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సూపర్ మార్కెట్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని , కాలం చెల్లిన వాటిని మార్కెట్లో పెట్టి సొమ్ము చేసుకుంటున్నా సుపర్ మార్కెట్ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ పాకెట్ పైన డేటును గమనించకుండా చాలా మంది నీ మోసం చేస్తున్నారని , కాలం చెల్లిన తిను బండారాలని గుర్తించాడు. గుర్తించిన వెంటనే ఆ తినుబండారాను తన పిల్లలకి ఇవ్వకుండా సూపర్ మార్కెట్ మేనేజర్ కు ఫిర్యాదు చేశాడు. మేనేజర్ ఆ వస్తువులను చూసి ఈ వస్తువులు మా షాప్ లో విక్రయించిన వస్తువులే అని వినియోధారానికి తెలిపాడు. వినియోగదారుడు అడిగిన ప్రశ్నలకు సూపర్ మార్కెట్ మేనేజర్ ఎలాంటి సమాధానం చెప్పకుండా బిత్తర చూపులు చూసాడు. ఇలాంటి ఘటనలు జరగడం సర్వసాధారణమని వినియోదారునికి తెలిపాడు. వినియోదారుడు చేసేది ఏమి లేక సూపర్ మార్కెట్ నుంచి వెనుదిరిగి వెళ్ళిపోయాడు. సూపర్ మార్కెట్లో జరిగిన సంఘటనను వినియోదారుడు కొంతమందికి ఆ వస్తువులను ఫోటో తీసి షేర్ చేసి మీడియా ముందు తనకు జరిగిన ఘటనను వివరించాడు.నాసిరకం ఫుడ్ ప్యాకెట్లు, ఎక్స్పైరీ డేట్ దాటిన ఉత్పత్తులు కస్టమర్లు అంటగడుతున్నాడన్నారు. అన్ని ఒకే చోట లభిస్తాయి కదా అని వెళ్లిన వినియోదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నాణ్యతలేని ఆహార పదార్థాలను అంటగడుతున్నారన్నారు. నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారన్నారు. ఇటీవలే వికారాబాద్ లో గత నాలుగు రోజుల క్రితం రిలయన్స్ సూపర్ మార్కెట్లో ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చిన ఘటన మరువకముందే మోర్ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన వస్తువులను అమ్మడం బాధాకరమన్నారు. ఇంత జరుగుతున్నా కానీ మాకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని సూపర్ మార్కెట్ యాజమాన్యం అన్నట్లు సమాచారం . మామ మాత్రం తనిఖీలు చేస్తూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సూపర్ మార్కెట్లపై చర్యలు తీసుకోవాలి . ఇలాంటి సూపర్ మార్కెట్లపై మున్సిపల్ అధికారులు స్పందించి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని వినియోదారులు కోరుతున్నారు.

## 12 కాలనీల అసోసియేషన్ సభ్యుల కొవ్వొత్తుల ర్యాలీ

● పాకిస్తాన్ జెండా ను చెప్పులతో కొడుతూ, జెండాను కాల్చి వేసిన కాలనీ వాసులు




బడంగ్పేట్ ఏప్రిల్ 26 (నగర నిజం)జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకుల పై ఉగ్రవాదు లు జరిపిన దాడిని ఖండిస్తూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ 12 కాలనీల అసోసియేషన్ సభ్యులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ జెండాను చెప్పులతో కొడుతూ కాల్చివేశారు కాలనీ వాసులు.పర్యాటకుల పై దాడి అత్యంత బాధాకరమని కాలనీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులంతా ఐక్యంగా ఉండాలని ఇకనైనా మేలుకోకుంటే హిందువుల పరిస్థితి గోరంగా ఉంటుందని అన్నారు. భవిష్యత్ తరాలకు హిందూ ధర్మం, నేర్పించవలసిన అవసరం ప్రతి వ్యక్తి పై ఉందని అన్నారు. ఉగ్రవాదులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని వారికి బతికి ఉండే అర్హత లేదని మండిపడ్డారు. భారతదేశం లో ఉంటూ ఉగ్రవాదులకు మద్దతు తెలుపుతున్నవారు ఇక్కడ ఉండే అర్హత లేదని మండిపడ్డారు.ఉగ్రవాదులు చర్యలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.భవిష్యత్ లో ఉగ్రవాదులు భారతదేశం పై దాడు చేయాలంటే ఓనికి పోయేలా ప్రతి చర్య ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి డి ఎల్ కాలనీ వాసులు బిట్టు(విజేందర్ కుమార్), నరేందర్, ఠాగూర్ ఉమేష్ సింగ్, నాగరాజ్, గిరి, సాయి నగర్ కాలనీ వాసులు గిరి, ప్రేమ్ కుమార్ రావు, విజయ యాదవ్, శివకుమార్ పద్మావతి కాలనీవాసులు కుమార్, సత్యనారాయణ చారి, మల్లికార్జున నగర్ కాలనీవాసులు శశిధర్ రావు, ఆనంద్, లోకాయుక్త కాలనీ వాసులు డి భాస్కర్ గౌడ్, సాయి నగర్ ఫేస్ -2 యశ్వంత్ తల్లాడి, గాయత్రి హిల్స్ కాలనీ వాసులు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ ఇరువేంటి తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ సభ..



● బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మఠం రాజశేఖర్..

చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 26 (నగర నిజం):చౌడాపూర్ మండలం నుండి భారీగా వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మఠం రాజశేఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నేడు బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్దాం అని బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మఠం రాజశేఖర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ బహిరంగ సభ నిర్వహించడంతో బిఆర్ఎస్ పార్టీనీ మించిన రాజకీయ పార్టీ లేదన్నారు,సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు కనీ,వినీ ఎరుగని రితిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల,నాయకులు,మేధావులు, ప్రజలు ఎంతోగానో,ఆసక్తిని చూపుతున్నారని వెల్లడించారు.పార్టీలకు అతీతంగా ప్రజలు,అభిమానులు,బహిరంగ సభకు తరలివచ్చి సభకు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దళితుని సీఎం చేసినందుకా వరంగల్ సభ

● పది సంవత్సరాల పాటుగా తెలంగాణ బిడ్డలను మోసం చేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది కాదా



ఖమ్మం: ఏప్రిల్ 26, ( నగర నిజం ప్రతినిధి ):అధికారం ఉంటేనే ప్రజల సమస్యలు పట్టించుకుంటావా కేసీఆర్ ప్రజలను మాయ మాటలు చెప్పి మోసం చేయడానికి ఈ వరంగల్ సభ నువ్వు ఎన్ని సభలు పెట్టిన మీరు చేసిన అక్రమాలలో మీ నాయకులు మీ ఎమ్మెల్యేలు చేసిన అవినీతి ప్రజలలో ఇప్పుడు కూడా వేడెక్కుతుంది ప్రజలు అన్ని గమనిస్తున్నారు నిన్ను గెలిపించిన ప్రజలే ఒక్కరోజు కూడా నువ్వు అసెంబ్లీ ముఖం చూడని మీరు నీ కానిస్టిట్యుయన్సీ ప్రజలనే మోసం చేసిన ఘనత నీకే దక్కుతుంది కల్వకుంట్ల చంద్రశేఖర రావు మీరు ఎన్ని సభలు పెట్టిన ఎన్ని లిక్కర్లు పంచినా ప్రజలు మాత్రం తరిమి కొట్టడానికి ఉన్నారని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఎద్దేవ చేశారు

## భారత్ సమ్మిట్ సమావేశాలలో న్యాయ్ పత్ ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

● పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



ఖమ్మం: ఏప్రిల్ 26, ( నగర నిజం.. ప్రతినిధి):హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్ 2025 సమావేశాలలో న్యాయ్ పత్ ఆఫ్ జస్టిస్ ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర ఎంపీలు ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎస్.బి.పల్లి గ్రామంలో బీరప్ప ఉత్సవాలకు తరలిరండి షెఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మే సత్యనారాయణ.

- ఏప్రిల్ 30 నుండి మే 8 వరకు బీరప్ప ఉత్సవాలు.
- రాష్ట్ర నలుమూలల నుండి తరలి రానున్న భక్తులు.
- విద్యుత్తు, తాగునీటి వసతి కల్పించాలని అధికారులకు వినతి.





షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని శేరిగూడభద్రాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయ పునర్నిర్మాణ ప్రారంభ మహోత్సవాన్ని భక్తులు విజయవంతం చేయాలని షఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలయ ధర్మకర్త ఎమ్మే సత్యనారాయణ కోరారు. ఉత్సవాల నేపథ్యంలో సాంప్రదాయంగా నిర్వహించే జోగెత్తడం (ఇంటింటికి వెళ్లి బియ్యం, డబ్బులు సేకరించడం) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గొంగడి ధరించి, డోలు వాయిస్తూ.. ఇంటింటికి వెళ్లి ధాన్యం, డబ్బులు సేకరించి ఉత్సవాల్లో గ్రామస్తులను భాగస్వాములుగా చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కరపత్రాలను విడుదలచేస్తూ ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 30 నుండి మే 8 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 20వేల మంది బీరప్ప భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం విద్యుత్తు తాగునీటి వసతి కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రధాన ఘట్టం మే 5న బీరప్ప స్వామి, కామరాతిదేవి కళ్యాణం ఉంటుందని వివరించారు. కులాలతో సంబంధం లేకుండా హిందూ బంధువులు అందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ ఎమ్మే దర్శన్, సెల్వాజి బి.శ్రీనివాస్, సంఘం అధ్యక్షుడు ఎమ్మే.అజయ్ పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం 9వ వార్డు కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం కొత్తూరు మున్సిపల్ 9 వార్డ్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ ఈనెల 27న ఎల్కతుర్తి జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కొత్తూరు మున్సిపల్ 9 వ వార్డ్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ పుట్టి 25 ఏండ్ల సందర్భంగా ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభ కోసం యావత్ దేశం ఎదురు చూస్తున్నారన్నారు.

## ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్జాతీయ ప్రధాన కార్యదర్శిగా మాచన రఘునందన్



హైదరాబాద్ ఏప్రిల్ 26 (నగరనిజం న్యూస్ )ఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా మాచన రఘునందన్ ను నియమించారు.ఈ ఈ నియామకాన్ని జాతీయ అధ్యక్షులు మంజీత్ సింగ్ పటేల్ ఫోన్ ద్వారా తెలియపరిచారని రఘునందన్ చెప్పారు. దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు కొత్త పెన్షన్ పథకం లో ఉన్నారని రఘునందన్ స్పష్టం చేశారు.2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ లో భాగస్వామ్య పింఛను పథకం అమలు ప్రారంభం అయ్యిందని,ఉద్యోగం అంటేనే ఒక సామాజిక భద్రత కాగా.. సి పి ఎస్ లో ఉన్న ఉద్యోగి కి అర్థిక భద్రత తో పాటు సామాజిక భద్రత కూడా ఉండదని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.ప్రమాద వశాత్తు ఎవరైనా సి పి ఎస్ ఉద్యోగి కి అవాంఛనీయ సంఘటన కు గురైతే కనీసం లక్ష రూపాయలు కూడా వారి ఖాతా లో ఉండవని, అటువంటపుడు పెన్షన్ రాని ప్రభుత్వ ఉద్యోగం కన్నా ప్రైవేటు ఉద్యోగమే మిన్న అన్న భావన ను కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ అభిప్రాయపడ్డారు.వచ్చే నెల ఉత్తర ప్రదేశ్ లో జరిగే జోనల్ సమావేశానికి తనను ఆహ్వానించారని "మాచన" తెలిపారు.

## పేద వధువు వివాహానికి వెస్సో ఆర్దిక సహాయం

కిర్లంపూడి, (కాకినాడ)ఏప్రిల్ 26 (నగరనిజం న్యూస్ )బీకాకినాడ జిల్లా, కిర్లంపూడి మండలం, సోమవరం గ్రామ నివాసి సురవన్ని నూకాచారి(46) కర్ర పని చేసుకుని జీవనం సాగించేవారు. ఇటీవల ఆయన బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడంతో పక్షవాతం వచ్చి కుడి వైపు చేయి, కాలు చచ్చుబడ్డాయి. కొంత కోలుకొన్నప్పటికి, కాలు చేయి సహకరించక పోవటంతో ఆయన తన వృత్తిని కొనసాగించలేక జీవనోపాధిని పూర్తిగా కోల్పోయారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆయన పెద్ద కుమార్తె లక్ష్మి వివాహం ఖరారై ఈ నెల 20వ తేదీన వారి అద్దె ఇంటి ముంగిట జరిగినది. కుటుంబం ఆర్థికంగా చాలా వెనుకబడినది కావడంతో వివాహానికి అవసరమైన కనీస ఖర్చులు కూడా భరించలేని స్థితిలో నూకాచారి కిర్లంపూడి సంఘ నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ ను సంప్రదించి, వివాహానికి ఆర్థిక సహాయం కోరారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు, స్థానిక సంఘ నాయకులు గౌరవ దాతల సహకారంతో వధువు తల్లికి 53,330/- రూపాయలు పెండ్లికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ కుమార్తె వివాహం జరుపడానికి కనీస ఖర్చులకు కూడా ఇబ్బందిపడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న సుధాకర్ గారికి సహాయం చేసి వధువు లక్ష్మి ని ఆశీర్వదించిన గౌరవ దాతలకు ధన్యవాదములు తెలిపారు.

## చిన్నకందుకూరులో టాస్కాకు భారీ స్పందన

- పంచాయతీ అఫీస్, ఆరోగ్య ఉప కేంద్రం వద్ద ఫ్లెక్సీ, పోస్టర్ల ఆవిష్కరణ
- వృద్ధుల్లో అవగాహన పెంచిన జయ మోహనా చార్య, చక్రపాణి



యాదగిరిగుట్ట ఏప్రిల్ 25 (నగరనిజం న్యూస్ ): మండుటెండలను సైతం లెక్క చేయక యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) రోజు వారీగా శుక్రవారం చేపట్టిన ఫ్లెక్సీ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం చిన్న కందుకూరు లో విజయవంత మైంది. పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రం వద్ద చిన్న కందుకూరు వయో వృద్ధులతో కలిసి టాస్కా ఫ్లెక్సీ, పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం లో మండల టాస్కా అధ్యక్ష కార్యదర్శులు జయ మోహనా చార్య, పులుగం చక్రపాణి మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి పాటుపడతాం అన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో టాస్కా చేస్తున్న కృషిని వారు విశదీకరించారు. వృద్ధుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని, వాటి పై అవగాహన కల్పించి,ప్రయోజనాలను వృద్ధులకు అందించేందుకు ఈ ప్రచారం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్ చేసిన ప్రసంగం సైతం వయోజనులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మంజుల తో పాటు గ్రామ వయోజనులు ఎర్ర ఉప్పలయ్య, గవ్వల సోమయ్య, సీస యాదగిరి, ఎర్ర ఐలయ్య, ఎర్ర మల్లయ్య, నమిలే లక్ష్మీనారాయణ, గుంటిక అంజి రెడ్డి, దొడ్డి బిక్షపతి, దుబ్బాక కొమురయ్య, బొల్లారం యాదయ్య, ఎర్ర నర్సయ్య, కాటం బాలయ్య, ఎర్ర పెద్ద నర్సయ్య, పందుల నర్సయ్య, భీమగాని బాలనర్సమ్మ, పద్మ నాగమణి, టాస్కా నాయకులు నూకల సుధాకర్ రెడ్డి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు. అవగాహన సదస్సు విజయవంతానికి తోడ్పడిన ఎర్ర మహేశ్ ను టాస్కా అభినందించింది.

## కొత్తూరు మున్సిపాలిటీలో భూ సమస్యను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై అవగాహన సదస్సును రంగారెడ్డి జిల్లాలోని కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ధరణి చట్టం. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూ సమస్యలు హద్దుల సమస్యలు రాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన చట్టంలో జియో ట్యాగింగ్ తో, అలాగే మ్యాప్ తో పాస్ పుస్తకాలను జారీ చేయనుందని వెల్లడించారు. దీంతో రైతులకు దారి సమస్య ఇతర ఇబ్బందులు ఎదురు కావని స్పష్టం చేశారు. అన్ని అర్హతలు ఉండి భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూ భారతి చట్టంతో ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. అర్హులందరూ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని హక్కులను పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సరిత, మున్సిపాలిటీ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ , తాహసిల్దార్ రవీందర్ రెడ్డి, , ఎంపీడీవో అరుంధతి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, సిఐ నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ డోలి రవీందర్ ,నాయకులు జండగూడెం సుదర్శన్ గౌడ్, ఇబ్రహీం, రఘు నాయక్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, వీరమోని దేవేందర్, అంబటి ప్రభాకర్, దయాకర్ గుప్తా, చిల్కమరి నరసింహ, ఎర్రోళ్ల జగన్ పీర్లగూడెం మహేష్ , జేనిగే జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ సభ

- చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్



షాద్ నగర్ ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం నందిగామ మండలం నుండి భారీగా వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లాలని చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నేడు బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్దాం అని చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ బహిరంగ సభ నిర్వహించడంతో బిఆర్ఎస్ పార్టీనీ మించిన రాజకీయ పార్టీ లేదన్నారు,సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు కనీ,వినీ ఎరుగని రితిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల,నాయకులు,మేధావులు, ప్రజలు ఎంతోగానో,ఆసక్తిని చూపుతున్నారని వెల్లడించారు.పార్టీలకు అతీతంగా ప్రజలు,అభిమానులు,బహిరంగ సభకు తరలివచ్చి సభకు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,26,(నగరనిజం): మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 4వ వార్డు కు చెందిన భూషన్నగరి రామకృష్ణ గౌడ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ 60,000 రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వారం లాంటిది దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్, వుడెం శ్రీనివాస్ రెడ్డి, ఈదుగాని శివులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- గజ్వేల్ డివిజన్ కు 14 రోటోవేటర్లు మంజూరి
- 50 శాతం సబ్సిడీపై మహిళా రైతులకు పంపిణీ
- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు తూముకుంట నర్సారెడ్డి
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,26,(నగరనిజం): రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ లతో కలిసి మండల పరిధిలోని 9 మంది మహిళా రైతులకు రోటోవేటర్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో 14 రోటోవేటర్లు మంజూరి కాగా, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా రైతులను ప్రోత్సహించే క్రమంలో ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయ యంత్రాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుండగా, ఈ అవకాశాన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ కూలీల కొరత అధిగమించడం, అధిక దిగుబడులు సాధించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుండగా, రబీ సీజన్ దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రతిచోట వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అక్కారం యాదగిరి, నాయకులు సుఖేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, రేగోండ గౌడ్, జహీర్, ఎక్బల్, రమేష్ గౌడ్, శివారెడ్డి, వుడేం శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, శ్రీగిరిపల్లి కుమార్, దప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరి రవి నూతనంగా న్యూ సిమెంట్, స్టీల్ తదితర భవన సామాగ్రి షాప్ ప్రారంభోత్సవం



మొయినాబాద్,26(నగర్ నిజం):భవన,ఇతర నిర్మాణాలకు సంబందించి నాణ్యమైన నాణ్యమైన సామాగ్రిని అందించినప్పుడే మార్కెటికింగ్ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్రంలోని ఏసీసీ, అల్ట్రాటెక్, ప్రియా, ఇతర సిమెంట్ డిస్ట్రబ్యూటర్లు ఎండీ తస్వర్ అలీ, ఎండీ రియాజ్ అలీ, కంపనీ ప్రతినిధి మధుకర్ బాబులు పేర్కోన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డు పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి రవి నూతనంగా న్యూ సిమెంట్, స్టీల్ తదితర భవన సామాగ్రి దుకాణాన్ని ఏర్పాటు చేయగా వారు శుక్రవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా పాల్గోని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర శివారు రోజు రోజుకు వేగంగా అభివృద్ధి చెందుతుందని అందుకు తగ్గట్టు నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని వారికి నాణ్యమైన సామాగ్రిని అందిస్తే వ్యాపారం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మనకు కూడా మంచి పేరు వస్తుందని అన్నారు. కస్టమర్లను అన్ని దేవుళ్లగా చూసుకున్నప్పుడే మన వ్యాపారం సక్రమంగా నడుస్తదని కూడా చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యాపారం వైపు దృష్టిసారించి ఆర్థికంగా బలోపేతం కావాలని వారు తెలిపారు. భవన నిర్మాణంలో వాడే సిమెంట్ను నాణ్యతతో కూడిన సరుకును అందించడం తమ లక్ష్యమని.. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని సూచిం చారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని ప్రజలు, కస్టమర్ల ఆశీర్వాదంతోనే సాధ్యమవుతోందని చెప్పారు. అందరూ ఆర్థికంగా ఎదిగి భవిష్యత్తు తరలకు మంచి మార్గనిర్దేశకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకుడు కుమ్మరి రవి కుమార్, నాయకులు కం జర్ల ప్రకాష్, ఆంద్ర్యూ, రవియాదవ్. గున్నాల గోపాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, మహేందర్ యాదవ్, అశోక్ యాదవ్, షాబాద్ శ్యాంరావు, బాబు రావు, హిమాయత్ నగర్, చిలుకూరు గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

## హనుమాన్ దేవదానికి భారీ

- విరాళం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి, ఘనంగా సత్కరించిన ఉమ్మడి మండల ఎంపీపీ శివశంకర్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి ప్రముఖ వ్యాపారవేత చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి గారు 27 లక్షల భారీ విరాళాన్ని చెక్ ద్వారా గ్రామస్తులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుని దేవాలయం నిర్మాణమవుతున్న మందిరమే స్వాభిమాన సంకేతమని సర్వోత్తం రెడ్డి పేర్కొన్నారు. అదృష్టం నాకు రావడం పూర్వజన్మ సుకృతమేనని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అంజం గౌడ్ , రాజు గౌడ్ , మంకల శ్రీశైలం , ఆవుల శివ , పబ్బే నరేందర్, ఎల్లికట్టె కృష్ణయ్య , నిరంజన్ గౌడ్ , భాస్కర్ గౌడ్ , అన్నారం నర్సింహా, పబ్బే రవితేజ , వెంకట్ చారి , నరేష్ , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక.



ములుగు మండలం , ఏప్రిల్,26,(నగరనిజం): శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు ఎందల స్వామీ ముదిరాజ్, కాయిత హరివర్ధన్ ,నింగ మదు ,నింగ గణేష్, అనంగళ్ళ నరేష్, యువకులు ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జహంగీర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం ఎందల స్వామీ మాట్లాడుతూ నాకు తెలిసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నాను కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేసి పేద ప్రజల ప్రక్షణ నిలబడి పనిచేస్తుంది అని ఎంతో ఆశించము కానీ ఇచ్చిన హామీలు అమలు చేయక ఫెయిల్ అయిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీతో ప్రజలకు నాయం జరగదు కేవలం కేసీఆర్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని కెసిఆర్ నాయకత్వంలో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, తాజా మాజీ జడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్ , తాజా మాజీ ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ కొమ్ము నవీన్ కుమార్, భూపాల్ రెడ్డి, బాలేష్, రవి, శ్రీరాంపూర్ గ్రామా నాయకులు దాసరి కనకేష్, సుదర్శన్, చంద్రశేకర్, సిహెచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# వరంగల్‌లో 27న ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్,26,(నగర నిజం):. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 15వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ యాదవ్ వరంగల్ లో ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహిస్తున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు .పోరాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ అద్భుతంగా తీర్చిదిద్ది అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడారు గజ్వేల్ నియోజకవర్గం నుండి బి ఆర్ఎస్ సభకు భారీ సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలు,తరలి వెళ్లాలని అన్నారు. వరంగల్ సభతో గజ్వేల్ నియోజకవర్గం లో పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి , ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మండల నాయకుల నాయకత్వంలో గజ్వేల్ నుంచి భారీగా తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు .రాబోయే కాలంలో మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు కేసిఆర్ కు పట్టం కట్టడం ఖాయం అన్నారు

# కాశ్మీర్లోఉగ్ర మూకల దాడికి నిరసనగా కాంగ్రెస్ కాగడాల ప్రదర్శన





- పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించిన బోడుప్పల్ కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి,ఏప్రిల్26(నగరనిజం) : కాశ్మీర్లో పహల్గాం టూరిస్టులపై ఉగ్రదాడిని ఖండిస్తూ శనివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కాగడాల ప్రదర్శనలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొనడంజరిగింది. ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు, దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పెద్ద ఎత్తున కాగడాల ప్రదర్శన చేపట్టారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులు చేసిన దాడిలో అమాయకులు మృతి చెందారు. మృతి చెందిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మేయర్ అజయ్ యాదవ్ కోరారు. దొంగ దెబ్బతీసిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు సంఘీభావం తెలుపుతూ పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# వరంగల్‌లో 27న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- చేగుర్ మాజీ సింగిల్ విండోస్ చైర్మన్ మరియు మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష విట్టల్ ముదిరాజ్



షాద్ నగర్ ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మరియు మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష విట్టల్ ముదిరాజ్ వరంగల్ లో ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహిస్తున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు .పోరాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ అద్భుతంగా తీర్చిదిద్ది అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడారు నందిగామ మండల నుండి బి ఆర్ఎస్ సభకు భారీ సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలు,తరలి వెళ్లాలని అన్నారు. వరంగల్ సభతో నందిగామ మండల తో పాటు గ్రామాల నుంచి పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విమానంలో ప్రయాణికురాలికి గుండెపోటు

- శంషాబాద్ విమానాశ్రయంలో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్
- ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రయాణికురాలు మృతి చెందినట్లు ప్రకటించిన వైద్యులు
- మృతురాలు బెంగళూరుకు చెందిన తులమ్మ (76) గా గుర్తించిన ఎయిర్ పోర్ట్ పోలీసులు
- కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తరాది విహారయాత్రకు వెళ్లిన మృతురాలు
- విహారయాత్ర ముగించుకొని బెంగళూరుకు వెళ్తుండగా ఘటన








రాజేంద్రనగర్, ఏప్రిల్ 26(నగరనిజం ప్రతినిధి):వారణాసి నుండి బెంగళూరు వెళ్తున్న ఇండిగో విమానంలో ప్రయాణికురాలికి గుండెపోటు వచ్చింది. దీంతో విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయానికి దారి మళ్ళి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అయితే అప్పటికే ఆలస్యం కావడంతో ప్రయాణికురాలు మృతి చెందినట్లు శంషాబాద్ విమానాశ్రయం లోని అపోలో ఆస్పత్రి వైద్యులు ప్రకటించినట్లు ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ ఇన్స్పెక్టర్ బాలరాజు శనివారం రాత్రి ప్రకటించారు. సీఐ బాలరాజు కథనం ప్రకారం.... కర్ణాటకలోని బెంగళూరు ప్రాంతానికి చెందిన మృతురాలు తులమ్మ (76) కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తరాది యాత్రకు వెళ్లారు. ఈ మేరకు యాత్ర ముగించుకొని శనివారం నాడు ఇండిగో విమానంలో వారణాసి నుండి బెంగళూరుకు బయలుదేరారు. అయితే విమానం గాల్లో ఉండగానే ఉన్నటువంటి తులమ్మకు చాతిలో నొప్పి ప్రారంభమైంది. దీంతో పైలట్ శంషాబాద్ ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో విమానాన్ని అత్యవసరంగా శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేశారు. ఈ మేరకు తులమ్మను శంషాబాద్ విమానాశ్రయంలోని అపోలో ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించిన అపోలో ఆసుపత్రి వైద్యులు... అప్పటికి ఆలస్యం కావడంతో ఆమె మృతి చెందినట్లు ప్రకటించారని సీఐ శంషాబాద్ విమానాశ్రయం ఔట్ పోస్ట్ ఇన్స్పెక్టర్ బాలరాజు వెల్లడించారు. ఈ మేరకు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు వెల్లడించారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



- మృతుడి ఒంటిపై హనుమంతుడి బొమ్మతోపాటు టిఆర్ఎస్ అక్షరాలు
- కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్న పహడిషరీఫ్ పోలీసులు

మహేశ్వరం ఎప్రిల్ 26 (నగరనిజం) :పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మృతదేహం లభించినట్లు పహాడీ షరీఫ్ సీఐ గురువారెడ్డి తెలిపారు. పహడిషరీ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్గో రోడ్డు సమీపంలోని ముత్యాలమ్మ గుడి జల్ పల్లి చెరువు వద్ద గుర్తుతెలియని పురుషుడు మృతదేహం లభించినట్లు తెలిపారు. మృతుడు సుమారు 35, నుంచి 40, సంవత్సరాల వయసు ఉంటుందన్నారు. మృతుడి ఒంటిపై నలుపు రంగు మొలతాడు కుడి చేతికి హనుమంతుడి పచ్చబొట్టు తో పాటు టిఆర్ఎస్ అక్షరాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి వివరాలు తెలిసిన వ్యక్తులు పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవనికి తరలి వెళ్దాం
- బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు భూమోల్లా కృష్ణయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం : నేడు తలపెట్టిన 27న చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బి ఆర్ టి యు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల.కృష్ణయ్య పిలుపు నిచ్చారు. ఈనెల 17వ, తేదీన, వరంగల్లోని బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి, నేటితో 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, పార్టీ రజతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి.ఆర్.టి.యు నాయకులు, కార్మిక వర్గం, పెద్ద ఎత్తున పాల్గొవాలని ,వేలాదిగా తరలి రావాలని, విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ సాధన కోసం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం, 14 సంవత్సరాలు నిర్విఘ్నంగా పోరాటం చేసి, కోట్లాదిమంది తెలంగాణ ప్రజల్ని పోరాటంలో దింపి, గల్లి నుండి ఢిల్లీ వరకు తెలంగాణ నినాదాన్ని ప్రజల గుండెల్లోకి తీసుకెళ్లి, అప్పటి ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెడల్ వంచి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. సాధించిన తెలంగాణలో ముఖ్యమంత్రిగాఉన్న కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి, ప్రజలకు ఉపయోగపడే, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి బంగారు తెలంగాణ దిశగా పాలన సాగించిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, వాటి అమలు కోసం కృషిచేసి, వాటిని సాధించిన స్వప్నికుడు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ, అధినేత కెసిఆర్ ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో ,తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా, అన్ని రంగాలలో ముందుకెళ్లిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కస్తూర్బా స్కూల్స్, వేలాదిగా స్థాపించి, దళిత బిడ్డలకు, మైనార్టీ బిడ్డలకు ,వెనుకబడిన తరగతుల బిడ్డలకు, గిరిజన బిడ్డలకు, నాణ్యమైన విద్యను అందించడంలో విజయం సాధించారని, అన్నారు. ప్రత్యే కంగా జిల్లాకి ఒక మెడికల్ కాలేజ్, స్థాపించిండని అన్నారు. ప్రతి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాలను, అన్ని డిపార్ట్మెంట్లు ఒకే దగ్గర ఉండే విధంగా, కలెక్టర్ కార్యాలయలను నిర్మించాడని , ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను నిర్మించాడని అన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణలో, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగు నీరుని, నల్లాల ద్వారా ఇంటింటికీ అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణ రైతులకు ,చెరువులను పునరుద్ధరిస్తూ ,మిషన్ కాకతీయ పేరుతో, చెరువులను అభివృద్ధి చేసి, వన సంరక్షణ, హరితహారం పేరుతో, వర్షాలు ఎక్కువ పడి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా చూసినటువంటి మహానుభావుడు అని గుర్తు చేశారు. వృద్ధులకి, వితంతువులకి, అంగవైకల్యం గల వారికి, 2వేల 3, వేల పెన్షన్ను పెంచి, వారికి పెద్దకొడుకు గా,పెద్దన్నగా, మారాడని, గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,పేరుతో ఆడపిల్లలకి ఒక లక్ష 116 రూపాయలు ఇచ్చి, పెద్ద మామగా మారినటువంటి సంగతి మర్చిపోరాదు అన్నారు. హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి, మల్టీ నేషనల్ కంపెనీలను, తీసుకువచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసావాలు జరిగే టట్టు చేసి, కేసీఆర్ కిట్టు పేరుతో 13వేల రూపాయలు అందించిన ఘనత, కేసీఆర్ కే దక్కింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ పాలనలో, బంగారు తెలంగాణగా మారి, సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసి, ఎన్నికల్లో గెలిచి, సంవత్సరం నర కాలంలోనే, ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క రంగం ప్రజలు సంతోషంగా లేరని, అందరూ బాధపడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన శాసనసభ్యులు, ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలును ,420 హామీలను ,అమలు చేయాలని ,కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రభుత్వాన్ని, ఎప్పటికప్పుడు, నిలదీస్తుందని, గుర్తు చేశారు. నేడు జరగబోయే వరంగల్ ల్లో జరగబోయే రజదోత్సవ సభలో, అనేక తీర్మానాలు చేయబోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పై, పోరాటాలకు పిలుపునివ్వబోతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీనీ బలంగ చేయబోతున్నామని,అనేక నిర్మాణం మార్పులు జరగబోతున్నాయని గుర్తు చేశారు. కావున వికారాబాద్ జిల్లా నుండి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక వర్గం, పెద్ద ఎత్తున కదలాలని ,వేలాదిగా తరలి రావాలని, పిలుపునిచ్చారు.

# జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు స్వాగతం పలికిన శివశంకర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 26 నగర నిజం నందిగామ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం – 2025 అవగాహన సదస్సు కార్యక్రమానికి విచ్చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ స్వాగతం పలికి శాల్వలతో ఘనంగా సన్మానించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కొత్తపల్లి 2004 -05 విద్యార్థులు.
- ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం.



శంకర్‌పల్లి ఏప్రిల్ 26(నగర నిజం)చదివే సమాజంలో గౌరవం మరియు ఉద్యోగం ఉపాధితో పాటు సమాజంలో గొప్ప మార్పు తీసుకొస్తుందని తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ మొండి వాగు చెన్నయ్య అన్నారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కొత్తపల్లి 2004–05 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసుకుని 20 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. నాటి విద్యార్థులే నేటి ఉద్యోగస్తులుగా, వ్యాపారస్తులుగా ఎదగడానికి ఏకైక ఆయుధం విద్యనేనని అన్నారు. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మనకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసిన ఉపాధ్యాయులను జీవితంలో ఎప్పుడు మర్చిపోరాదని అలాంటి విద్యాలయానికి గ్రామానికి ఎప్పుడు రుణస్తులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 32 మంది పూర్వ విద్యార్థులు నేడు గ్రామీణ ప్రాంతాల్లో కానీ మన కొత్తపల్లి పాఠశాలలో కూడా ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతుందని దీనికై మీ వంతుగా మన గ్రామంలో ఉన్న బడి ఈడు ఉన్న పిల్లల్ని మనబడి లోనే చేర్పించాలని అన్నారు. మేము కష్టపడి మన గ్రామంలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి పాఠశాలగా మార్చామన్నారు. మన పాఠశాలకు 70 సంవత్సరాల చరిత్ర ఉన్నదని దాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 1998 నుండి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అప్గ్రేడ్ చేయడానికి ఆనాటి ప్రధానోపాధ్యాయులుగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజిక కార్యకర్త అయిన పాప గారి ఆశీర్వాదం పిల్లలందరూ బడిలో ఉండడానికి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి తిరిగి పిల్లలందరినీ బడికి తీసుకొచ్చేవారన్నారు. బాల్య వివాహాల పైన బాల కార్మికులు లేనటువంటి సమాజాన్ని నిర్మించడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ప్రధానోపాధ్యాయురాలు ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది బ్రహ్మచారి, వెంకట్రావు, శ్రీనివాసరావు, ముకుందరావు, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, శివకుమార్, నీలకంఠం, వనిత మరియు ఆనాటి అటెండర్ అయినా ఫక్రుద్దీన్ గార్లను ఘనంగా పూర్వ విద్యార్థులు ఆహ్వానించి సన్మానించి పూర్వపు రోజులను గుర్తు చేసుకుంటూ తమ తమ తరగతి గదులకు వెళ్లి అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మాకు విద్యను అందించి ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన మా పాఠశాలను మరింతగా అభివృద్ధి పొందడానికి సహకారం అందజేస్తామన్నారు. తర్వాత ఆనాటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సంతోషంగా గడిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గల్ఫ్‌లో ప్రాణ స్నేహితులతో కందుకట్ల సందడి

- ప్రాణ స్నేహితుల కలిసి దుబాయిలో పర్యటిస్తున్న సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి
- దుబాయిలో సిద్దు రెడ్డి తో పాటు సినీ నటుడు ఇంద్రసేన్, సామాజికవేత్త మన్నన్ సందడి
- చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంజాయ్ చేస్తున్న మిత్రులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26(నగరనిజం ప్రతినిధి):సామాజిక కార్యక్రమాలతో ఒకరు.... సినిమా షూటింగులతో మరొకరు... వ్యాపారాలతో ఇంకొకరు ఇలా బిజీబిజీగా గడిపే ముగ్గురు ప్రాణ స్నేహితులు గల్ఫ్ లో సమ్మర్ వెకేషన్స్ ను ఎంజాయ్ చేస్తున్నారు.ముస్తాఫా...ముస్తాఫా డోంట్ వర్రీ ముస్తాఫా కాలం నీ నేస్తం ముస్తాఫా అంటూ ఎడారి దేశంలో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన సినీ నటుడు ఇంద్రసేన్, నగరానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, వ్యాపారవేత్త మన్నన్ ముగ్గురూ ప్రాణ స్నేహితులు. కందకట్ల సిద్దు రెడ్డి రియల్ ఎస్టేట్ వంటి చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ ప్రాణ స్నేహితులైన సినీ నటుడు ఇంద్రసేన్, మన్నన్ సహకారంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంటారు. సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తుంటారు. సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగే స్నేహితుడు కందకట్ల సిద్దు రెడ్డిని భుజం తట్టి ప్రోత్సహిస్తారు సినీ నటుడు ఇంద్రసేన్, వ్యాపారవేత్త మన్నన్. మరోవైపు శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన సినీ నటుడు ఇంద్రసేన్ అవకాశాలు దొరికినప్పుడల్లా సినిమాల్లో హీరోగా నటిస్తూనే తన అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఇలా ముగ్గురి దారులు వేరైనా ఒకరిని ఒకరు భుజం తట్టి ప్రోత్సహించడానికి అలవాటుగా మార్చుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాకుండా సంతోషం వచ్చినా.... దుఃఖం వచ్చినా వీరు కలిసే ఉంటారు. ఈ తరుణంలో నిత్యం బిజీబిజీగా గడిపే ముగ్గురు ప్రాణ స్నేహితులు ఇప్పుడు సమ్మర్ వెకేషన్స్ ఎంజాయ్ చేయడానికి గల్ఫ్ బాట పట్టారు. ఈ మేరకు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన, వ్యాపారవేత్త మన్నన్ ముగ్గురు కలిసి దుబాయ్ పర్యటనకు వెళ్లారు. అలసట తీర్చుకోవడానికి అన్నట్లుగా దుబాయ్ లో పర్యటిస్తున్న వీరు....గల్ఫ్ వీధుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడుపుతున్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దిల్‌సుఖ్‌నగర్ షోరూమ్‌లో "ఆర్టిస్ట్రీ" బ్రాండెడ్ జ్యూవెలరీ షో ప్రారంభం



దిల్ సుఖ్ నగర్ / హైదరాబాద్, ఏప్రిల్ 26( నగర నిజం) : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దిల్ సుఖ్ నగర్ ఆగర్ షోరూమ్‌లో విశిష్టమైన "ఆర్టిస్ట్రీ" బ్రాండెడ్ జ్యూవెలరీ షో ప్రారంభమైంది. ఏప్రిల్ 26 నుంచి మే 4, 2025 వరకు జరుగనున్న ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాలు మరియు జాతిరత్నాలతో రూపొందించిన అద్భుతమైన ఆభరణాలను ప్రదర్శిస్తున్నారు. అత్యున్నత కళానైపుణ్యం, అంతులేని హుందాతనంతో కూడిన ఈ ఆభరణాలు "ఆర్ట్ ఇన్ ఎవరీ జువ్వల్ అనే సందేశాన్ని ప్రతిబింబించనున్నాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిలు,మరియు స్టోర్ మెడ్ షరీఫ్ ప్రారంభించారు. వినియోగదారులు, శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. "ఆర్టిస్ట్రీ" షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రాండ్ల సమాహారమైన "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం మరియు పార్టీ సందర్భాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "ఎరా" వజ్రాభరణాల శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాల సేకరణ, "ఎత్నిక్స్" హస్తకళా ఆభరణాలు, "జోల్" ఆధునిక డిజైన్ల తేలికపాటి ఆభరణాలు, "డివైన్" భారతీయ సంప్రదాయాల్ని ప్రతిబింబించే ఆభరణాలు, చిన్నారుల కోసం ప్రత్యేకమైన "స్టార్లెట్" ఆభరణాలు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నారు. బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, రత్నాభరణాలు, అన్కట్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాభరణాల విలువపై 25 శాతం తగ్గింపు లభ్యమవుతాయి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తోంది. వీటిలో పారదర్శక ధరలు, జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాల విక్రయంపై 100 శాతం విలువ లభించడం, వజ్రాభరణాల మార్పిడిపై 100 శాతం విలువ ఇవ్వడం, నూరు శాతం బి.ఐ.ఎస్. హాల్‌మార్క్ హుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ధృవీకరించిన వజ్రాభరణాలు, జీవితకాల నిర్వహణ, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యత తనిఖీకి క్యారెట్ ఎనలైజర్ వంటి వాగ్దానాలు ఉన్నాయి.




**● మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గురించి:**

1993లో కేరళలో స్థాపితమైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, మలబార్ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ. ప్రస్తుతానికి 13 దేశాల్లో 390కి పైగా షోరూములు, 14 హోల్‌సేల్ యూనిట్లు, డిజైన్ కేంద్రాలు, ఫ్యాక్టరీలతో విస్తృత రిటైల్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ప్రపంచపు అతిపెద్ద జ్యూవెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో ఉంది. డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్‌లో 19వ స్థానాన్ని దక్కించుకుంది.


# డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి

## రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎస్ఐ శ్రీనివాస రావు



హయత్‌నగర్ / నగరనిజం :ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ, ప్రమాదాలకు కారణం కాకుండా ఉండాలని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎస్ఐ శ్రీనివాస రావు అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఉపయోగించకూడదని సూచించారు.హయత్‌నగర్ 1 డిపోలో ట్రాఫిక్ నియమాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్ అధ్యక్షతన ఎస్ఐలు సంతోష్ కుమార్, శ్రీనివాస రావు పాల్గొన్నారు.అదే కార్యక్రమంలో, సంస్థ విసి అండ్ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు "గ్రాండ్ పీక్ సీజన్ ఛాలెంజ్ – 2025 (జి.పి.సి–2025)"ను డిపో మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఏప్రిల్ 14 నుండి జూన్ 30 వరకు ఈ ఛాలెంజ్ కొనసాగుతుందని, ప్రతి ఉద్యోగి సమయపాలన పాటిస్తూ ప్రయాణికుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కోరారు. అదనంగా, అధిక ఆదాయం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సత్తయ్య ఏఈ, అరుణ, శ్రీనివాస్ రెడ్డి, అమరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం



బిఎన్‌రెడ్డి నగర్–నగరనిజం :జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ జిల్లా పహల్గామ్ లోని బైనారస్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు నిరసనగా శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బి.ఎన్.రెడ్డి డివిజన్ లో ఎన్జీవోస్ కాలనీ నుండి వైద్యనగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ బి.ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె విజయ్ నేత మాట్లాడుతూ, ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వెంటనే పట్టుకుని కఠిన శిక్ష విధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కశ్యప్, వెంకట్రావు, మాకం శ్రీనివాస్ నేత, హనుమ కిరణ్, సురేందర్ బాబు, దశరథ్ నేత, ఉదయ్ రెడ్డి, వేణు చౌదరి, బాలు బాయ్, ప్రసాద్, శివ, వంశీ, మహేష్, సాయి రెడ్డి, సుధీర్ మరియు విజన్ క్రికెట్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ టెక్నికల్ ఇన్స్టిట్యూషన్ నేతృత్వంలో

## బ్రిలియంట్ ఆరిజాన్స్ 2025 వార్షికోత్సవ వేడుకలు



అబ్దుల్లాపూర్‌మెట్ / నగరనిజం : బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ టెక్నికల్ ఇన్స్టిట్యూషన్ నేతృత్వంలో కసిరెడ్డి నారాయణరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ రీసర్చ్, బ్రిలియంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్, ఎడ్యుకేషనల్ సొసైటీ ఆఫ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో బ్రిలియంట్ ఆరిజాన్స్ 2025 వార్షికోత్సవ వేడుకలను కాలేజీ ఆవరణలో అత్యంత వైభవంగా నిర్వహించారు.విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రత్యేక వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వేదికపై ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కే రాజేశ్వర్ రెడ్డి, బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బ్రిలియంట్ కాలేజీ వైస్ చైర్మన్ కసిరెడ్డి దుర్గ ప్రసాద్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. అనంతరం అతిథులు విద్యార్థులకు ప్రేరణ కలిగించే విధంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, విద్యారంగం అభివృద్ధిలో బ్రిలియంట్ సంస్థలు విశేష పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కే రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బలమైన విద్యా వ్యవస్థే ఒక సమాజాన్ని శక్తివంతం చేస్తుందని, విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, బ్రిలియంట్ గ్రూప్ అన్ని రంగాలలో విద్యార్థులకు ఉత్తమమైన వనరులు, అవకాశాలు కల్పిస్తూ ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రొవైడ్ చేసిన వేదికలను సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తు పట్ల కృషి చేయాలని హితవు పలికారు.ఈ సందర్భంగా కళాత్మక ప్రదర్శనలు, నాటికలు, పాటలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శిస్తూ సభలోని వారందరినీ మంత్రముగ్ధులను చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్, ఆర్ట్ గ్యాలరీలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.అంతేకాక, మేధావులుగా నిలిచిన విద్యార్థులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు , నగదు అందజేశారు. వార్షికోత్సవంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ రుస్తుం, డాక్టర్ ఎం నరేంద్ర, డాక్టర్ వి వీరన్న, డాక్టర్ కంట్లం, మేనేజ్మెంట్ ప్రతినిధులు కసిరెడ్డి రాజిరెడ్డి, కసిరెడ్డి రఘువోత్తం రెడ్డి, టి. నారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏవోలు, హెచ్వోడీలు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.మొత్తం కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు తమలోని ప్రతిభను నూరిపోసి ప్రదర్శించడంతో వార్షికోత్సవం మధురానుభూతిని మిగిల్చింది.

# నేడు ఛలో... వరంగల్

- వరంగల్ బీఆర్ఎస్ సభను విజయవంతం చేయండి
- ముకునూర్ బీఆర్ఎస్ నాయకులు సన్నాయిల ప్రేమ్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : నేడు వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ 25 ఏళ్ల రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముకునూర్ బీఆర్ఎస్ నాయకులు సన్నాయిల ప్రేమ్ కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పదేండ్ల కేసీఆర్ పాలన స్వర్ణ యుగమన్నారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే హామీలను తుంగలో తొక్కి, ఆరు గ్యారెంటీలను పూర్తిగా విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని, మూడున్నరెండ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది మళ్ళీ బీఆర్ఎస్సేనని అన్నారు. కెసిఆర్ పది సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికీ గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని చెప్పారు. వరంగల్ సభకు ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. 25 ఏళ్ల బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను పండుగలా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రజతోత్సవ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పర్యటకులపై దాడికి నిరసనగా ర్యాలీ




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : కాశ్మీర్ పహల్గంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి పిరికిపంద్య చర్య అని ఇది మానవత్వానికి మాయని మచ్చ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. కాశ్మీర్ పహల్గంలో పర్యాటకులపై జరిగిన ముస్కరుల దాడిని నిరసిస్తూ శుక్రవారం రాత్రి ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... పాకిస్తాన్ కు కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి, జంగయ్య, శివశంకర్, శ్రీశైలం, మహేందర్, రవీందర్, గణేష్, పాండు, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.**

# నేడు ఛలో... వరంగల్

- బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి
- సింహగర్జన తరహాలో.. వరంగల్ రజతోత్సవ సభ
- పట్నం నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలి
- తుర్కయంజాల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పాటు ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు నేడు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని తుర్కయంజాల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చూడాలి.. ఆయన మాట వినాలన్న ఆత్రుతతో ప్రజలంతా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడతారన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాల గులాబీ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా తరలిరావాలని పేర్కొన్నారు. పదేండ్ల కేసిఆర్ పాలన స్వర్ణయుగమన్నారు. కేసిఆర్ ప్రసంగం వినేందుకు యావత్ దేశం ఎదురుచూస్తోందని అన్నారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే హామీలను తొంగలో తొక్కి, ఆరు గ్యారెంటీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని ఇక అయిపోయిందని, మూడున్నరేండ్ల తరువాత మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికీ గ్రామాల్లో బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నాయకత్వంలో గులాబీ సైన్యమంతా ఓరుగల్లుకు దండు కట్టాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలతో పాటు రైతులు, యువత, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలంతా మళ్ళీ కేసిఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివెళ్లి గులాబీ పండుగను విజయవంతం చేద్దామని వారు పేర్కొన్నారు.

# నేడు ఛలో... వరంగల్

- బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి
- సింహగర్జన తరహాలో.. వరంగల్ రజతోత్సవ సభ
- పట్నం నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలి
- నజ్దిక్ సింగారం మాజీ సర్పంచ్ అరుణమ్మ పాండురంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పాటు ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు నేడు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని నజ్దిక్ సింగారం మాజీ సర్పంచ్ వన్నెవాడ అరుణమ్మ పాండురంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చూడాలి.. ఆయన మాట వినాలన్న ఆత్రుతతో ప్రజలంతా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడతారన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల గులాబీ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా తరలిరావాలని పేర్కొన్నారు. పదేండ్ల కేసిఆర్ పాలన స్వర్ణయుగమన్నారు. కేసిఆర్ ప్రసంగం వినేందుకు యావత్ దేశం ఎదురుచూస్తోందని అన్నారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే హామీలను తొంగలో తొక్కి, ఆరు గ్యారెంటీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని ఇక అయిపోయిందని, మూడున్నరేండ్ల తరువాత మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికీ గ్రామాల్లో బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నాయకత్వంలో గులాబీ సైన్యమంతా ఓరుగల్లుకు దండు కట్టాలన్నారు. యాచారం మండలం నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలతో పాటు రైతులు, యువత, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలంతా మళ్ళీ కేసిఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివెళ్లి గులాబీ పండుగను విజయవంతం చేద్దామని వారు పేర్కొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

- పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి
- ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- గున్గల్ తాజా మాజీ సర్పంచ్ కాశమల్ల ఇందిరా



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని గున్గల్ తాజా మాజీ సర్పంచ్ కాశమల్ల ఇందిరా డిమాండ్ చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం అని అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.... జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడిని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని వారు డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని పేర్కొన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని తెలిపారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి, ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# కౌలు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలి

- వృకాసం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య
- ఓంకారేశ్వరాలయ ఈఓ శ్రీనివాస్ రావుకు వినతి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : కొన్ని ఏళ్లుగా సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు పూర్తీ హక్కులు కల్పించి, పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య కోరారు. ఈ మేరకు శనివారం ఓంకారేశ్వరాలయ ఈఓ శ్రీనివాస్ రావుకు కౌలు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయా గ్రామాల్లో కొన్ని ఏళ్లుగా కౌలు రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. రైతులకు 37 ఏ సర్టిఫికేట్లు కూడా ఉన్నాయని తెలిపారు. కౌలు బకాయిలు చెల్లించాలని రైతులను ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. కౌలు రైతులకు పూర్తిగా హక్కులు కల్పించాలన్నారు. కౌలు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. కౌలు బకాయి చెల్లిస్తేనే రెన్యూవల్ చేస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. కౌలు రైతులకు అధికారులు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంగయ్య, రైతులు రాములు, చెన్నయ్య, నర్సింహ, సంజీవ, సురేష్, బుగ్గరాములు, యాదయ్య, శ్రీరాములు, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డైరెక్టర్ జక్క రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 ( నగరనిజం ) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పాటు ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు నేడు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చూడాలి.. ఆయన మాట వినాలన్న ఆత్రుతతో ప్రజలంతా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడతారన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల గులాబీ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా తరలిరావాలని పేర్కొన్నారు. పదేండ్ల కేసిఆర్ పాలన స్వర్ణయుగమన్నారు. కేసిఆర్ ప్రసంగం వినేందుకు యావత్ దేశం ఎదురుచూస్తోందని అన్నారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే హామీలను తొంగలో తొక్కి, ఆరు గ్యారెంటీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని ఇక అయిపోయిందని, మూడున్నరేండ్ల తరువాత మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికీ గ్రామాల్లో బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నాయకత్వంలో గులాబీ సైన్యమంతా ఓరుగల్లుకు దండు కట్టాలన్నారు. నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలతో పాటు రైతులు, యువత, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలంతా మళ్ళీ కేసిఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివెళ్లి గులాబీ పండుగను విజయవంతం చేద్దామని ఆయన పేర్కొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం,శ్రీరామనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రోవత్తుల ర్యాలీ






శేరిలింగంపల్లి నగర, నిజం న్యూస్:జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం, శ్రీరామనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రోవత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను వెంటనే కాల్చిచంపాలని, ఉగ్రవాద లక్షణాలు ఉన్న వారిని భూమిపై ఉంచకూడదని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. పాకిస్తాన్‌పై కఠినమైన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఏ దేశంపైనా దాడి చేసే ధైర్యం లేకుండా చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడిని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని వారు డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని పేర్కొన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని తెలిపారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి, ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామనగర్ కాలనీ అధ్యక్షుడు కె. శివకుమార్, బీసీ రాష్ట్ర అధ్యక్షులు ఒంగోలు శ్రీనివాస్, బీసీ అధ్యక్షులు మాధవరావు, అసోసియేషన్ సభ్యులు టీవీ రమణ, డాక్టర్ మల్లేశ్, మాధవ, నర్సింహారెడ్డి, చంద్రమౌళి, రెహమాన్, పుల్లయ్య, ఈశ్వరయ్య, పగిడి వెంకటేశ్వర్లు, తిరుపతి, మొహమ్మద్, పేపర్ సందీప్, గణేష్ ఫోటో స్టూడియో శ్రీను, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గల్ఫ్‌లో ప్రాణ స్నేహితులతో కందకట్ల సందడి


ప్రాణ స్నేహితుల కలిసి దుబాయిలో పర్యటిస్తున్న సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి


దుబాయిలో సిద్దు రెడ్డి తో పాటు సినీ నటుడు ఇంద్రసేన్, సామాజికవేత్త మన్నన్ సందడి

చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంజాయ్ చేస్తున్న మిత్రులు









రాజేంద్రనగర్, ఏప్రిల్ 26(నగరనిజం ప్రతినిధి):సామాజిక కార్యక్రమాలతో ఒకరు.... సినిమా షూటింగులతో మరొకరు... వ్యాపారాలతో ఇంకొకరు ఇలా బిజీబిజీగా గడిపే ముగ్గురు ప్రాణ స్నేహితులు గల్ఫ్ లో సమ్మర్ వెకేషన్స్ ను ఎంజాయ్ చేస్తున్నారు.ముస్తాఫా...ముస్తాఫా డోంట్ వర్రీ ముస్తాఫా కాలం నీ నేస్తం ముస్తాఫా అంటూ ఎడారి దేశంలో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన సినీ నటుడు ఇంద్రసేన్, నగరానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, వ్యాపారవేత్త మన్నన్ ముగ్గురూ ప్రాణ స్నేహితులు. కందకట్ల సిద్దు రెడ్డి రియల్ ఎస్టేట్ వంటి చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ ప్రాణ స్నేహితులైన సినీ నటుడు ఇంద్రసేన్, మన్నన్ సహకారంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంటారు. సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తుంటారు. సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగే స్నేహితుడు కందకట్ల సిద్దు రెడ్డిని భుజం తట్టి ప్రోత్సహిస్తారు సినీ నటుడు ఇంద్రసేన్, వ్యాపారవేత్త మన్నన్. మరోవైపు శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన సినీ నటుడు ఇంద్రసేన్ అవకాశాలు దొరికినప్పుడల్లా సినిమాల్లో హీరోగా నటిస్తూనే తన అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఇలా ముగ్గురి దారులు వేరైనా ఒకరిని ఒకరు భుజం తట్టి ప్రోత్సహించడానికి అలవాటుగా మార్చుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాకుండా సంతోషం వచ్చినా....దుఃఖం వచ్చినా వీరు కలిసే ఉంటారు. ఈ తరుణంలో నిత్యం బిజీబిజీగా గడిపే ముగ్గురు ప్రాణ స్నేహితులు ఇప్పుడు సమ్మర్ వెకేషన్స్ ఎంజాయ్ చేయడానికి గల్ఫ్ బాట పట్టారు. ఈ మేరకు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన, వ్యాపారవేత్త మన్నన్ ముగ్గురు కలిసి దుబాయ్ పర్యటనకు వెళ్లారు. అలసట తీర్చుకోవడానికి అన్నట్లుగా దుబాయ్ లో పర్యటిస్తున్న వీరు....గల్ఫ్ వీధుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడుపుతున్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఎన్టీఆర్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం





మొయినాబాద్, ఏప్రిల్ 23 (నగర నిజం) : తెలంగాణ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఎన్టిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు విజయ ప్రభంజనం మ్రోగించారు. 2025 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో వరుసగా ముగ్గురు విద్యార్థులు షేక్ అక్ర తబసుం, తిరునగరి వర్ష, గూడిపల్లి బ్లెస్సీ 993/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం లో నిలువడం హర్షనీయం. ఎంఈసి, సీఈసీ గ్రూప్ లో వరుసగా బ్యాగరి చతుర్వేద, గూడూరు అనుష్క 977, 975/1000 మార్కులు సాధించి ఆరవ స్థానంలో నిలిచారు. అదే విధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో రమ్యశ్రీ, దేశవత్ వీణ భాయి 466/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచారు. ఎంఇసి లో అమిరెడ్డి నిఖిల 494/500 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. సి ఈ సి గ్రూప్ లో చిదురాల శ్రుతి, సుధా వర్మ 493/500 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 275 మందికి గాను160 మందికి 90% పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం లో 240 మంది విద్యార్థినులకు గాను120మంది విద్యార్థినులు 90% పైగా మార్కులను సాధించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో.. ట్రస్ట్ సీఈఓ రాజేంద్ర కుమార్, డీన్ డాక్టర్ రామారావు, డైరెక్టర్ వేంకటేశ్వర్ లు విద్యార్థులకు తమ అభినందనలు తెలియచేశారు.

# విద్యాభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి

## చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి



మొయినాబాద్,23( నగర నిజం): విద్యాపట్టాలు అందరూ పొందగలుగుతారు విద్యా పట్టాలతో పాటు సమాజ సేవలో పాలుపంచుకున్నప్పుడే వారికి గుర్తింపు లభిస్తుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. హిమాయత్నగర్ పరిధిలోని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఫార్మసి విభాగంలో సాయిలక్ష్మీ పల్లా వీహెచ్ఎ పట్టా పొందారు. ఈ సందర్భంగా పిహెచ్ఎలో డిజైన్ సిందాసిస్ అండ్ పాసిబుల్ బయాలజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నోవెల్ 1.4 బెంజోకన్జంక్షన్ అనే అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి సాయిలక్ష్మీ పల్లాకు వీహెచ్ఎ లభించింది. ప్రొఫెసర్ పులిగుల్ల శంకరయ్య పర్యవేక్షణలో సాయిలక్ష్మీ పల్లా పరిశోధన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ పురుషోత్తంరెడ్డి చేతుల మీదుగా ఆమెకు బుధవారం విహెచ్ పట్టా కార్యక్రమాన్ని నిర్వహించి అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఫార్మసి విభాగంలో దేశానికి సేవ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. పట్టాలు పొందడం ఎంతో అవసరం ఉన్నా సమాజ సేవ కోసం కృషి చేయడం అంతే అవసరమన్నారు. దేశానికి పరిశోధనలు ఎంతో కీలకమైనవని మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీతో పరిశోధనలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ డైరెక్టర్ సువర్ణదేవి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, రిజిస్ట్రార్ రవీందర్, రిసర్చ్ డీన్ ఆచార్య కిష్టఫర్, రాజేందర్ రెడ్డి జగదీష్ కుమార్ , శంకరయ్య, కుమారస్వామి, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవనికి తరలి వెళ్దాం

## టిఆర్ఎస్ నాయకుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి



మొయినాబాద్ మున్సిపాలిటీ ప్రతినిధి ఏప్రిల్, 26 (నగర నిజం) : నేడు తలపెట్టిన 27న చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ నాయకులు, మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈనెల 17వ, తేదీన, వరంగల్లోని బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి, నేటితో 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, పార్టీ రజతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొవాలని ,వేలాదిగా తరలి రావాలని, విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ సాధన కోసం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం, 14 సంవత్సరాలు నిర్విఘ్నంగా పోరాటం చేసి, కోట్లాదిమంది తెలంగాణ ప్రజల్ని పోరాటంలో దింపి, గల్లి నుండి ఢిల్లీ వరకు తెలంగాణ నినాదాన్ని ప్రజల గుండెల్లోకి తీసుకెళ్లి, అప్పటి ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. సాధించిన తెలంగాణలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి, ప్రజలకు ఉపయోగపడే, అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలు చేసి బంగారు తెలంగాణ దిశగా పాలన సాగించిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, వాటి అమలు కోసం కృషిచేసి, వాటిని సాధించిన స్వప్నికుడు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ, అధినేత కెసిఆర్ ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో ,తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా, అన్ని రంగాలలో ముందుకెళ్లిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కస్తూర్బా స్కూల్స్, వేలాదిగా స్థాపించి, దళిత బిడ్డలకు, మైనార్టీ బిడ్డలకు ,వెనుకబడిన తరగతుల బిడ్డలకు, గిరిజన బిడ్డలకు, నాణ్యమైన విద్యను అందించడంలో విజయం సాధించారని, అన్నారు. ప్రత్యే కంగా జిల్లాకి ఒక మెడికల్ కాలేజ్, స్థాపించిందని అన్నారు. ప్రతి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాలను, అన్ని డిపార్ట్మెంట్లు ఒకే దగ్గర ఉండే విధంగా, కలెక్టర్ కార్యాలయలను నిర్మించాడని , ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను నిర్మించాడని అన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణలో, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగు నీరుని, నల్లాల ద్వారా ఇంటింటికీ అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణ రైతులకు ,చెరువులను పునరుద్ధరిస్తూ ,మిషన్ కాకతీయ పేరుతో, చెరువులను అభివృద్ధి చేసి, వన సంరక్షణ, హరితహారం పేరుతో, వర్షాలు ఎక్కువ పడి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా చూసినటువంటి మహానుభావుడు అని గుర్తు చేశారు. వృద్ధులకి, వితంతువులకి, అంగవైకల్యం గల వారికి, 2వేల 3, వేల పెన్షన్ను పెంచి, వారికి పెద్దకొడుకు గా,పెద్దన్నగా, మారాడని, గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,పేరుతో ఆడపిల్లలకి ఒక లక్ష 116 రూపాయలు ఇచ్చి, పెద్ద మామగా మారినటువంటి సంగతి మర్చిపోరాదు అన్నారు. హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి, మల్టీ నేషనల్ కంపెనీలను, తీసుకువచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసావాలు జరిగే టట్టు చేసి, కేసీఆర్ కిట్టు పేరుతో 13వేల రూపాయలు అందించిన ఘనత, కేసీఆర్ కే దక్కింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ పాలనలో, బంగారు తెలంగాణగా మారి, సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసి, ఎన్నికల్లో గెలిచి, సంవత్సరం నర కాలంలోనే, ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క రంగం ప్రజలు సంతోషంగా లేరని, అందరూ బాధపడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన శాసనసభ్యులు, ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలును ,420 హామీలను ,అమలు చేయాలని ,కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రభుత్వాన్ని, ఎప్పటికప్పుడు, నిలదీస్తుందని, గుర్తు చేశారు. నేడు జరగబోయే వరంగల్ ల్లో జరగబోయే రజదోత్సవ సభలో, అనేక తీర్మానాలు చేయబోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పై, పోరాటాలకు పిలుపునివ్వబోతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీనీ బలంగ చేయబోతున్నామని,అనేక నిర్మాణం మార్పులు జరగబోతున్నాయని గుర్తు చేశారు. కావున చేవెళ్ల నియోజకవర్గం నుంచి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక వర్గం, పెద్ద ఎత్తున కదలాలని ,వేలాదిగా తరలి రావాలని, పిలుపునిచ్చారు.

# చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవనికి తరలి వెళ్దాం

## బీఆర్ఎస్ నాయకుడు చిలుకూరు విలేజ్ అధ్యక్షుడు రామ్ చందర్ ముదిరాజ్



మొయినాబాద్ మున్సిపాలిటీ ప్రతినిధి ఏప్రిల్, 26 (నగర నిజం) : నేడు తలపెట్టిన 27న చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు విలేజ్ అధ్యక్షుడు రామ్ చందర్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు. ఈనెల 17వ, తేదీన, వరంగల్లోని బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి, నేటితో 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, పార్టీ రజతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొవాలని ,వేలాదిగా తరలి రావాలని, విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ సాధన కోసం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం, 14 సంవత్సరాలు నిర్విఘ్నంగా పోరాటం చేసి, కోట్లాదిమంది తెలంగాణ ప్రజల్ని పోరాటంలో దింపి, గల్లి నుండి ఢిల్లీ వరకు తెలంగాణ నినాదాన్ని ప్రజల గుండెల్లోకి తీసుకెళ్లి, అప్పటి ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. సాధించిన తెలంగాణలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి, ప్రజలకు ఉపయోగపడే, అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలు చేసి బంగారు తెలంగాణ దిశగా పాలన సాగించిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, వాటి అమలు కోసం కృషిచేసి, వాటిని సాధించిన స్వప్నికుడు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ, అధినేత కెసిఆర్ ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో ,తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా, అన్ని రంగాలలో ముందుకెళ్లిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కస్తూర్బా స్కూల్స్, వేలాదిగా స్థాపించి, దళిత బిడ్డలకు, మైనార్టీ బిడ్డలకు ,వెనుకబడిన తరగతుల బిడ్డలకు, గిరిజన బిడ్డలకు, నాణ్యమైన విద్యను అందించడంలో విజయం సాధించారని, అన్నారు. ప్రత్యే కంగా జిల్లాకి ఒక మెడికల్ కాలేజ్, స్థాపించిందని అన్నారు. ప్రతి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాలను, అన్ని డిపార్ట్మెంట్లు ఒకే దగ్గర ఉండే విధంగా, కలెక్టర్ కార్యాలయలను నిర్మించాడని , ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను నిర్మించాడని అన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణలో, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగు నీరుని, నల్లాల ద్వారా ఇంటింటికీ అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణ రైతులకు ,చెరువులను పునరుద్ధరిస్తూ ,మిషన్ కాకతీయ పేరుతో, చెరువులను అభివృద్ధి చేసి, వన సంరక్షణ, హరితహారం పేరుతో, వర్షాలు ఎక్కువ పడి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా చూసినటువంటి మహానుభావుడు అని గుర్తు చేశారు. వృద్ధులకి, వితంతువులకి, అంగవైకల్యం గల వారికి, 2వేల 3, వేల పెన్షన్ను పెంచి, వారికి పెద్దకొడుకు గా,పెద్దన్నగా, మారాడని, గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,పేరుతో ఆడపిల్లలకి ఒక లక్ష 116 రూపాయలు ఇచ్చి, పెద్ద మామగా మారినటువంటి సంగతి మర్చిపోరాదు అన్నారు. హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి, మల్టీ నేషనల్ కంపెనీలను, తీసుకువచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసావాలు జరిగే టట్టు చేసి, కేసీఆర్ కిట్టు పేరుతో 13వేల రూపాయలు అందించిన ఘనత, కేసీఆర్ కే దక్కింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ పాలనలో, బంగారు తెలంగాణగా మారి, సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసి, ఎన్నికల్లో గెలిచి, సంవత్సరం నర కాలంలోనే, ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క రంగం ప్రజలు సంతోషంగా లేరని, అందరూ బాధపడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన శాసనసభ్యులు, ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలును ,420 హామీలను ,అమలు చేయాలని ,కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రభుత్వాన్ని, ఎప్పటికప్పుడు, నిలదీస్తుందని, గుర్తు చేశారు. నేడు జరగబోయే వరంగల్ ల్లో జరగబోయే రజదోత్సవ సభలో, అనేక తీర్మానాలు చేయబోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పై, పోరాటాలకు పిలుపునివ్వబోతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీనీ బలంగ చేయబోతున్నామని,అనేక నిర్మాణం మార్పులు జరగబోతున్నాయని గుర్తు చేశారు. కావున చేవెళ్ల నియోజకవర్గం నుంచి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక వర్గం, పెద్ద ఎత్తున కదలాలని ,వేలాదిగా తరలి రావాలని, పిలుపునిచ్చారు.